బీబీనగర్ : రాయరావుపేట్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్ : జడ్పీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి, అధికారులు

బాపూజీ జీవితం ఆదర్శనీయం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- యాదగిరిగుట్ట మండలం కాచారంలో, తుర్కపల్లి మండలం వెంకటాపురంలో గాంధీజీ విగ్రహాల ఆవిష్కరణ

యాదగిరిగుట్ట, అక్టోబర్ 2 : బాపూజీ జీవితం అందరికీ ఆదర్శనీయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి పురస్కరించుకుని మండలంలోని కాచారం గ్రామంలో గాంధీజీ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ చెప్పిన సత్యం, అహింసా మార్గాలు మనిషిని ఉన్నతుడిని చేస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని పాటించాలన్నారు. సత్యం, అహింసే తన సిద్ధాంతాలుగా, సత్యగ్రహం ఆయుధంగా బ్రిటీష్ వాళ్లను ఎదుర్కొని స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తోట కూరి అనూరాధ, సర్పంచ్ కొండ అరుణ, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, తాళ్లగూడెం మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని వెంకటాపురంలో గాంధీజీ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో మెగా లెజెండ్స్ సోషల్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఆర్గనైజేషన్ సభ్యులు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బీమేశ్వర్ రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు జీవీవీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంజులారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కర్ణాకర్, బొరెడ్డి వనజా, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పరమేశ్, కోఆప్షన్ రహమత్‌షరీఫ్, నాయకులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్

మహాత్ముడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్‌క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, డీఈఓ నారాయణరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శ్యాంసుందర్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శంకరయ్య, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ధనావత్ బీకూనాయక్, సీఈఓ సీహెచ్.కృష్ణారెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ అంజిరెడ్డి నివాళులర్పించారు.

మోత్కూరు : పట్టణంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి

చౌటుప్పల్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

బీబీనగర్ : మండల కేంద్రంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం) మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మంగమ్మ, జడ్పీటీసీ నరేందర్‌గుప్తా

తుర్కపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుశీల

బొమ్మలరామారం : మండల కేంద్రంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి

రామన్నపేట : కక్కిరేణిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్యోతి

మోటకొండూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పైళ్ల ఇందిర

ఆలేరు రూరల్ : కొలనుపాకలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి

రాజాపేట : జాలలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి

వలిగొండ : గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ

చౌటుప్పల్ : గాంధీ వేశధారణలో ట్రినిటీ పాఠశాల విద్యార్థులు

నేడు పోచంపల్లి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 2 : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు, చిలువేరు బాలనరసింహ, బందారపు లక్ష్మణ్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు ఇంద్రియాల, 8గంటలకు శివారెడ్డి గూడెం, జలాల్పూర్, మెహర్‌నగర్, హైదర్పూర్, భీమనపల్లి, జిబ్లక్‌పల్లి, వంకమామిడి, ధర్మారెడ్డిల్లిలో పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. ఇంద్రియాల నుంచి జంపల్లి వరకు మూసీ నదిపై రూ.2.15కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వేతన పెంపు ఆర్పీల హర్షం

- సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

ఆలేరు, అక్టోబర్ 2 : ఆర్పీలకు వేతనాన్ని పెంచడాన్ని హర్షిస్తూ సోమవారం పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఫ్లెక్సీకి ఆర్పీలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మోరిగాడి మాధవీ వెంకటేశ్, ఆర్పీలు బింగి అన్నపూర్ణ, డి.ధనలక్ష్మి, ఎం.నవనీత, ఎం.సునీత, పి.భాగ్య, రమ, దేవి, వందన, మహేశ్వరి, సమ్మక్క, వాణి పాల్గొన్నారు.

ఆలేరులో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్పీలు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

భూదాన్‌పోచపల్లి, అక్టోబర్ 2 : పట్టణంలోని 12వ వార్డుకు చెందిన దోర్నాల లక్ష్మికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.21వేల చెక్కును కౌన్సిలర్ దేవరాయకుమార్ సోమవారం లబ్ధిదారుకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి సీత శ్రవణ్, 12వ వార్డు అధ్యక్షుడు దోర్నాల గణేశ్, నాయకులు సంగెం చంద్రయ్య, రుద్ర శ్రీశైలం, భారత గిరివాస్, దోర్నాల మధు, తుమ్మ అంబాదాస్, బోగ నాగరాజు, పగడాల పాండు, పున్న యాదగిరి పాల్గొన్నారు.